

పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు

## ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన హరీశ్‌రావు

జనగామ, జూన్ 20 (నమస్తే తెలంగాణ) : ఇటీవల ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా పల్లా ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని హరీశ్‌రావు ఆకాంక్షించారు. పల్లాను పరామర్శించిన వారిలో జహీరాబాద్, సంగారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేలు మాణిక్యరావు, చింతా ప్రభాకర్, వివేక్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్‌రావు ఉన్నారు.

## ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలని పూజలు


వనదేవతలకు మొక్కులు చెల్లిస్తున్న నాయకులు

నర్మెట, జూన్ 20: జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ శుక్రవారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు ములుగు జిల్లా మేడారంలో వనదేవతలకు మొక్కులు చెల్లించారు. సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, జిల్లా నాయకులు పెద్ది రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్, మండల నాయకులు నక్కల రవి, బెడదం సుధాకర్, ఆమెడపు కిరణ్‌రెడ్డి, మేకల రాజు, బోయిని లింగం, చిలుమోజు రాజు, కొర్ర రవి, మారబోయిన నర్సింహులు, కుర్రి సత్యనారాయణ, లింగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్రీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నర్మెట, జూన్ 20: మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో కెమిస్ట్రీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పుష్పకుమారి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసిన వారు ఈ నెల 23వ తేదీ సాయంత్రం 3 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలలో జరిగే డెమోకు హాజరుకావాలని కోరారు. ఎంపికైన వారికి ప్రతీ పిరియడ్‌కు రూ.182 గౌరవ వేతనం చెల్లిస్తామని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు 967695 9203 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

బచ్చన్నపేట, జూన్ 20: ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సునిల్ మాట్లాడుతూ గ్రామాల్లో పెద్ద ఎత్తున దండోర జెండాను ఆవిష్కరించాలని కోరారు. మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ సాధించామన్నారు. ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్, రవీందర్, నాయకులు నర్సింగరావు, రాజు, అంజయ్య, అనిల్, కుమారస్వామి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలకు ఓటడిగే హక్కు లేదు


గాంధీనాయక్,

కొడకండ్ల, జూన్ 20 : గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించిన నేపథ్యంలో కాంగ్రెస్ నేతలకు మళ్లీ ఓటడిగే హక్కు లేదని జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్ పేర్కొ న్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించని స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతల మోసాలను ప్రజలు ఇకపై నమ్మరని తెలిపారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్న జర్నలిస్టుల ను అధికార పార్టీ నేతలు బెదిరిస్తూ మాట్లాడం అప్రజాస్వామికం, చట్ట విరుద్ధమ న్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పేదలను విస్మరించి, అధికార పార్టీ కార్య కర్తలకు ప్రాధాన్యం ఇచ్చారని ఆయన విమర్శించారు. పల్లెబాట కార్యక్రమం పేర గ్రామాలకు వస్తున్న కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలపై నిలదీయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లపై నిరసన

- సముద్రాలలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు స్వాధీనం చేసుకున్న పేదలు
- ఎవరు అడ్డుకున్నా తమకు ఇచ్చిన స్థలంలోనే ఉంటామని వెల్లడి


సముద్రాలలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద లబ్ధిదారులు, పేదలు


ఇంటి స్థలం మంజూరు పత్రంతో సాట్ల ఉపేంద్ర

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 20 : ప్రజాపాలన ప్రభుత్వం అని చెబుతున్నా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోవడంతో మండలంలోని సముద్రాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని సముద్రాలలో బీఆర్ఎస్ పాలనలో 10 డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేశారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిర్మాణం పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేరకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ గ్రామానికి 29 ఇందిరమ్మ ఇండ్లు మంజూరవగా మొదటి విడుతలో అర్హులను ఎంపిక చేసినా, చివరికి అనర్హులకే కేటాయించారు. దీంతో డబుల్ బెడ్ రూం ఇండ్లకు ఎంపికైన నిరుపేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం డబుల్ బెడ్ రూం ఇండ్లలోకి చేరారు. మరోవైపు పక్కనే సర్వే నంబర్ 653/బీలోని ప్రభుత్వ భూమిలో 113 మందికి ఇంటి స్థలాలు గతంలోనే కేటాయించారు. ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులు నల్ల రేగడి భూమి అని ఇండ్లు నిర్మించుకోలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామానికి చెందిన పేదలు ప్రభుత్వ భూమిలోని ముళ్ల చెట్లను తొలగించా రు. ప్రభుత్వాలు మారినా మా తల రాత మా రడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తూ గతంలో ప ట్టాలు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడే ఇండ్లు నిర్మించుకుంటామని, అధికారులు ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని వారు స్పష్టం చేశారు.

### ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులకు అందిస్తాం
– డీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్

గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేస్తాం. నిధులు మంజూరవగానే అన్ని వసతులు కల్పించి నిరుపేదలకు ఇండ్లను అందిస్తాం. అప్పటి వరకు ఎవరూ డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో ఉండొద్దు. ఇళ్ల చుట్టూ తుమ్మ చెట్లు ఉన్నాయి, రాత్రి వేళ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది ప్రభుత్వం అందించే వరకు ఈ ఇండ్లలో ఎవరూ ఉండొద్దు.

# మత్తు పదార్థాల నివారణకు చర్యలు చేపట్టాలి

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ చౌరస్తా, జూన్ 20 : మత్తు పదార్థాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నార్కోటిక్స్ (మత్తు) పదార్థాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత కమిటీ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. డాక్టర్ల అనుమతి లేకుండా, ప్రిస్క్రిప్షన్ చూడకుండా మందులు విక్రయించొద్దని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో యువత మత్తు పదార్థాలకు అలవాటుపడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రచార వాల్ పోస్టర్లు, కరపత్రాలతో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో జనగామ ఆర్డీవో గోపీరామ్, జిల్లా సంక్షేమశాఖ అధికారి ఫ్లోరెన్స్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, ఇంటర్ విద్య అధికారి జితేందర్‌రెడ్డి, ఏసీపీ భీమ్‌శర్మ, డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు, ఎక్సైజ్ అధికారి అనిత, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

## జిల్లాకు రెండు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు

జనగామ చౌరస్తా, జూన్ 20 : రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు రెండు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) మంజూరైనట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయనొక ప్రకటన చేశారు. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏటీసీ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణను అందించడానికి టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను స్థాపిస్తున్నట్లు వెల్లడించారు. ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థలు)ను ఏటీసీ కేంద్రాలుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిందని తెలిపారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందిన తర్వాత యువత తమ సొంత కంపెనీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చని వెల్లడించారు.

## నేడు మాజీ మంత్రి ఎర్రబెల్లి పర్యటన

దేవరుప్పుల, జూన్ 20: అమెరికా, వియత్నాం పర్యటనల అనంతరం శుక్రవారం రాత్రి ఇండియాకు తిరిగి వచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌రావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎర్రబెల్లి శనివారం ఉదయం 9 గంటలకు వస్తారని, అనంతరం నాయకులతో మా ట్లాడి పలు గ్రామాల్లో పర్యటిస్తారని దయాకర్ తెలిపారు. ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

# హామీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలం


ఇప్ప పృథ్వీరెడ్డి

దేవరుప్పుల, జూన్ 20: గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ నాయకుడు సింగరాజుపల్లికి చెందిన ఇప్ప పృథ్వీరెడ్డి అన్నా రు. సింగరాజుపల్లిలో శుక్రవారం ఆయన మాట్లాడారు. హామీలను గాలికొదిలేసిన ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు పల్లెబాట చేపట్టిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో రెండు సార్లు రైతుభరోసా ఎగ్గొట్టారని, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.15 వేలు హామీ అటకెక్కిందన్నారు. ఆసరా పింఛన్లను రెట్టింపు చేసి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విస్మరించిందన్నారు. రాజీవ్ యువవికాసం పథకం అమల్లోకి రాలేదన్నారు. హామీల అమలు కోసం పల్లెబాటకు వస్తున్న కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీయాలని పృథ్వీరెడ్డి కోరారు.

### జర్నలిస్టులను బెదిరించడం అప్రజాస్వామికం

టీ–పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జర్నలిస్టులను బెదిరించడం అప్రజాస్వామికమని, ఆమె వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పృథ్వీరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు జర్నలిస్టులు రావొద్దని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ఝాన్సీరెడ్డి నియంతృత్వ పోకడలను అందరూ ఆయన గమనించాలని కోరారు.

## కంచనపల్లిలో నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి


ఎమ్మెల్యే శ్రీహరికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రఘునాథపల్లి, జూన్ 20: మండలంలోని కంచనపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇండ్లలో నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి కోరారు. ఈ మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలోని వారి నివాసంలో సీపీఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కంచనపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉండడంతో సీపీఐ నేతలతు జోక్యం చేసుకుని పేదలకు అందించిందన్నారు. ఇళ్లకు తాగునీరు, విద్యుత్ లేదని, తలుపులు, కిటికీలు లేవన్నారు. మౌలిక వసతులు కల్పించాలని కోరగా ఎమ్మెల్యే కడియం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పాని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతూరి సుగుణమ్మ, ఆదిసాయన్న,ఆకుల శ్రీనివాస్, కావటి యాదగిరి, పసులు డానియేలు, కందుకూరి మల్లేశ్, వెంకటయ్య, కృపానందం, శ్రీలత, అనిత, శోభ పాల్గొన్నారు.

## ఎంజేపీ మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

జనగామ రూరల్, జూన్ 20: జనగామ మండలం పెంబర్తిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడిషన్స్ కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ కే భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. బీఎస్సీ, ఎంపీసీ, ఎంఎస్‌సీఎస్, ఎంఈసీఎస్, ఎంపీసీఎస్, బీజడ్సీ, బీకాం, సీఏ, బీఏ కోర్సులు ఉన్నాయని తెలిపారు. ఇంటర్ ఉత్తర్ణులైన విద్యార్థులు ఈ నెల 24లోగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు హాస్టల్ వసతి, యూనిఫామ్, నోటు బుక్స్, ట్రాక్ సూట్, బెడ్ షీట్లు, ప్రతి నెల కాస్మోటిక్ ఖర్చులకు రూ.275 అందజేస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 7013310928, 9441255110 నంబర్లకు సంప్రదించాలని ఆమె కోరారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

జనగామ రూరల్, జూన్ 20 : తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి బంగారం, నగదు దోచుకుపోయిన ఘటన గురువారం అర్ధరాత్రి మండలంలోని వెంకిర్యాల శివారు తుకుంబాయికుంటలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తుకుంబాయి కుంటకు చెందిన వాకిటి రామనర్సమ్మ తన కంటికి ఆపరేషన్ కోసం గురువారం ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లింది. ఇది గమనించిన దొంగలు అర్ధరాత్రి ఇంటి తాళాలు పగులకొట్టి చోరీకి పాల్పడ్డాడు. 13 తులాల బంగారం, రెండు వేల నగదును దోచుకుపోయారు. రామనర్సమ్మ కుమారుడు శుక్రవారం ఇంటికి వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని జనగామ డీసీపీ రాజామహేంద్రనాయక్, ఏఎస్పీ నితిన్ చేతన్, సీఐ దామోదర్‌రెడ్డి పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## 27న గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికుల ఆందోళన

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 20 : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపు మేరకు ఈనెల 27న హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు యూనియన్ రాష్ట్ర నాయకుడు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో కంబలోజు రాజు అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్ ఘనపూర్, చిల్పూరు మండలాల గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ, ఉద్యోగ కార్మికులకు రెండు నెలలు నుంచి వేతనాలు చెల్లించడంలేదన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు కాని జీపీ కార్మికుల పేర్లను అప్‌డేట్ చేసి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, జీవో నంబర్ 51 సవరించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలన్నారు. బీమా సౌకర్యాన్ని రూ.15 లక్షలకు అమలు చేయాలనే డిమాండ్లతో ఈ నెల 27న చలో పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం చేపట్టామన్నారు. దీనిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు జీడి ఆనందం, రతన్ సింగ్, స్టేషన్ ఘన్‌పూర్ మండల ప్రధాన కార్యదర్శి రావుల జగన్నాదం, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేశ్, నాయకులు కుమారస్వామి, గౌస్‌మియా, సుజాత, వెంకటయ్య, నాగరాజు, అనిల్, వెంకట్ నర్సు, రాధిక, లావణ్య, రేణుక, సాయి పాల్గొన్నారు.

# అప్పు చెల్లించమంటే కడియం అనుచరుడినని బెదిరింపులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో బాధితుల ఆందోళన


గన్ను నర్సింహులు ఇంటి ముందు ధర్నా చేస్తున్న బాధితులు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 20 : తీసుకున్న అప్పును చెల్లించాలని బాధితులు ఆందోళన నిర్వహించిన ఘటన శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. డివిజన్ కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు కుమారుడు గన్ను ఉమాశంకర్ మూడేళ్ల క్రితం తన స్నేహితులైన భువనగిరి విద్యాసాగర్ వద్ద రూ.50 లక్షలు, కుమ్మరికుంట్ల ప్రదీప్ వద్ద రూ.25 లక్షలు, మునిగాల విజయ్ వద్ద రూ.20 లక్షలు అప్పు తీసుకున్నాడు. ఉమాశంకర్ కుటుంబం ఆర్థికంగా ఉండడంతోపాటు ఇంటి వద్ద షాపు ఉంది. తన తండ్రి గ్రామాల్లో కాంట్రాక్టు పనుల కోసం, వరంగల్‌లో పెద్ద ఎత్తున షాపు పెడుతున్నానని, జనగామలో కూడా బ్రాంచి పెడుతున్నానని చెప్పి అప్పులు చేశాడు. ఈ నేపథ్యంలో అప్పులు ఇచ్చిన వారు గత సెప్టెంబర్ డబ్బులు చెల్లించాలని కోరగా రేపు, మాపు అంటూ వాయిదాలు వేస్తున్నాడు. ఈ నేపథ్యంలో విసుగు చెందిన బాధితులు ఉమాశంకర్ వ్యవహారాన్ని అతడి తండ్రి గన్ను నర్సింహులు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన నర్సింహులు అప్పులకు నాకు సంబంధం లేదు, నాకు చెప్పి ఇచ్చారా అని ప్రశ్నించాడు. నేను ఎమ్మెల్యే కడియం శ్రీహరి మనిషినని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బెదిరించినట్లు బాధితులు తెలిపారు. దీంతో శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి ఉమాశంకర్ ఇంటి ముందు ధర్నా చేపట్టగా పోలీస్‌లు విరమింపజేశారు. అప్పులు చెల్లించాలని ఉమాశంకర్‌ను తన ఇంటి వద్ద అడుగగా అతడి తల్లి కళావతి తమను అసభ్యంగా దుర్భాషలాడిందని బాధితులు తెలిపారు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు పెట్టారు. కాగా ఇంటి మీదకు వచ్చి అప్పులు చెల్లించాలని గొడవ చేసి తమ పరువు పోయేలా చేశారంటూ ఉమాశంకర్ తల్లి కళావతి సైతం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమైంది.


విద్యార్థులకు పలకలు అందిస్తున్న పానుగంటి సాత్విక్

## విద్యార్థులకు పలకలు, పెన్నుల పంపిణీ

దేవరుప్పుల, జూన్ 20: పుట్టిన రోజు అనగానే కొవ్వొత్తులు వెలగించడం, కేకులు కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న ఈ రోజుల్లో ఓ విద్యార్థి తన బర్త్‌డే వేడుకలను పాఠశాలలో సేవా కార్యక్రమంగా మార్చి ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పెదమడూరుకు చెందిన మాజీ ఎంపీటీసీ పానుగంటి గిరి–విజయ కుమారుడు పానుగంటి సాత్విక్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం తన పుట్టిన రోజు వేడుకలను స్థానిక ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులందరికీ పలకలు, బలపాలు, పెన్నులు, పెన్సిళ్లు, బిస్కెట్లు అందించారు. ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకున్నాడు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ పుట్టిన రోజు డబ్బులు వృథా చేయకుడా చిన్ననాటి నుంచే సేవాకార్యక్రమాలు అలవాటు చేసుకుంటే ఉత్తమ పౌరులుగా గుర్తింపుపొందుతారని సూచించారు.

## అక్షరాస్యత శాతాన్ని పెంచాలి :డీఈవో

జనగామ చౌరస్తా, జూన్ 20 : జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జడ్పీ హైస్కూల్‌లో ఇండియా లిటరసీ ప్రోగ్రాం, తెలంగాణ ఓపెన్ స్కూల్, యూఎల్ఎల్ఏఎస్ యాప్ అంశాలపట్ల క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా భోజన్న హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌రెడ్డి, విజయ్ కుమార్, శంకర్‌రావు, నాగరాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


చిన్నారులకు పలకలు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

రఘునాథపల్లి, జూన్ 20: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంతోనే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నా రులకు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీ సెంటర్లకు పంపించాలని కోరారు. వీరికి ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు లక్ష్మణ్, ప్రదీప్‌కుమార్ కోళ్ల రాజు, కూరెళ్లి వేదకుమార్, రహీం పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా రంజాన్

రఘునాథపల్లి, జూన్ 20: మండలంలోని గబ్బెట గ్రామ ట్రాక్టర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎండీ రంజాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పుట్టల బాబు, కార్యదర్శిగా పులి రామాంజనేయులు, సహాయ కార్యదర్శిగా యెలిశాల అంజయ్య, సభ్యులుగా చిట్యాల యాకయ్య, కొడిశాల సుధాకర్, పొన్నం జనార్థన్, జెట్టబోయిన రాజు, సత్యనారాయణ ఎన్నికయ్యారు. రంజాన్ మాట్లాడుతూ ట్రాక్టర్స్ యజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

నర్మెట, జూన్ 20: మండలంలోని మచ్చుపహాడ్ జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో 2004–2005 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న భూక్య రాజన్న ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తోటి పూర్వ విద్యార్థులు, స్నేహితులు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆపదలో ఉన్న వారికి చేయూతనందించడంలో తమ బ్యాచ్ విద్యార్థులు ముందుంటారని పలువురు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

దేవరుప్పుల, జూన్ 20: జనగామ–సూర్యాపేట హైవేపై మండలంలోని సీతారాంపురం స్టేజీ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కడవెండికి చెందిన తునికి గణేశ్, బొందుగుల కొండయ్య తమ ద్విచక్రవాహనంపై దేవరుప్పులకు వచ్చి వరి విత్తనాలు కొనుగోలు చేసి ఆటోలో పంపించారు. వీరు బైక్‌పై తిరిగి కడవెండికి వెళ్తుండగా సీతారాంపురం మూలమలుపులో సూర్యాపేట నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న కారు వేగంగా వస్తూ ఢీకొంది. ఈ ఘటనలో గణేశ్‌కు స్వల్పగాయాలవగా, వెనక కూర్చున్న బొందుగుల కొండయ్యకు కాలు, చేయి విరిగిపోగా, తలకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు బాధితులను దవాఖానకు పంపించారు. కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాధితుల నుంచి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు

## దేవరుప్పులలో యువకుడి ఆత్మహత్య

దేవరుప్పుల, జూన్ 20: మండల కేంద్రానికి చెందిన జోగు సతీశ్(35) శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జోగు సతీశ్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని పేర్కొన్నారు. మృతుడికి భార్య నర్మద, ఇద్దరు కుమార్తులు, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

దేవరుప్పుల, జూన్ 20: జనగామ–సూర్యాపేట హైవేపై మండలంలోని సీతారాంపురం స్టేజీ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కడవెండికి చెందిన తునికి గణేశ్, బొందుగుల కొండయ్య తమ ద్విచక్రవాహనంపై దేవరుప్పులకు వచ్చి వరి విత్తనాలు కొనుగోలు చేసి ఆటోలో పంపించారు. వీరు బైక్‌పై తిరిగి కడవెండికి వెళ్తుండగా సీతారాంపురం మూలమలుపులో సూర్యాపేట నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న కారు వేగంగా వస్తూ ఢీకొంది. ఈ ఘటనలో గణేశ్‌కు స్వల్పగాయాలవగా, వెనక కూర్చున్న బొందుగుల కొండయ్యకు కాలు, చేయి విరిగిపోగా, తలకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు బాధితులను దవాఖానకు పంపించారు. కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాధితుల నుంచి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు

## అగ్ని ప్రమాదంలో గృహోపకరణాలు దగ్ధం

–జనగామ చౌరస్తా, జూన్ 20 : జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ ఏరియాలో శుక్రవారం ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగి గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. సంజయ్‌నగర్‌కు చెందిన మహేశ్, స్వప్న దంపతులు శుక్రవారం కూలీ పనులకు వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, బట్టలు, బంగారం, కుట్టు మిషన్లు, వంట సామగ్రి కాలి బూడిదయ్యాయి. ప్రమాదం జరగడానికి గల కారణంతో పాటు ఆస్తి నష్టం ఎంత జరిగిందనే విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ఎలాంటి విద్యార్హత లేకున్నా పర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-325336
★ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10th, ఇంటర్, డిగ్రీ పాసైనవారు అర్హులు. ఆకర్షణీయమైన జీతం రూం+భోజనం ఫ్రీ, ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 7337378927, 7842425065. NTW-337101

CHANGE OF NAME
I MOODIKE LAVANYA W/O MOODIKE SAMMAIAH(Late) R/o H.No. 9-65/2, Dubbapally, Chelpur(V), Ghanpur(M), Jayashankar Bhupalpally District, TG. I Declare that Myself MOODIKE LAVANYA alias MOODIKA LAVANYA is the one and the same person. for all future purposes.

DOCUMENT MISSING
I, MASHETTI PADMA W/O MASHETTI SURYA NARAYANA,R/o H.No.2-72, Chinnamadur village, of Devaruppula Mandal, Jangaon District, My OriginalSale Deed, vide document No.358/1998, dated 27-02-1998 SRO, Jangaon is lost. While travelling on 16-06-2025 Bus Journey from my village To Devaruppula. So can found it Please Call 9553999669.

BUSINESS OFFER
★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174. NT-325295

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రచురించే ముందు తగిన విచారణ జరపాలని కోరుతున్నాం. ప్రకటనదారు చెబుతున్న దేనికీ నమస్తే తెలంగాణ బాధ్యత వహించదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565